# 5

# ఇమ్మానుయేలు గూర్చిన సూచన

## (యెషయా 7)

7వ అధ్యాయంనుండి 12వ అధ్యాయం వరకు ఎంత అద్భుతమైన ప్రవచనాలతో కూడుకొని యున్నది. ఆరవ అధ్యాయంలో దేవుడు యెషయాను పిలిచినప్పటినుండి తరువాత అతడు రాజైన ఆహాజును ఎదుర్కొనబోవు సమయం ఇమ్మానుయేలు రాకను గూర్చిన ప్రకటనకు 7వ అధ్యాయంలో దారి తీసింది. 8వ అధ్యాయం సిరియా మరియు ఇశ్రాయేలు (ఉత్తర రాజ్యము) యొక్క నాశనం గురించి చెబుతూ తదుపరి శేషజనం రక్షించబడుతున్నందున హామీ నిశ్చయతను అందిస్తుంది. 9వ అధ్యాయం సమాధానకర్త యొక్క రాకడను వివరిస్తుంది. అష్షూరు దేవుని శిక్షకు కారణమవుతున్నందున ప్రవచనం 10వ అధ్యాయంలోవున్నది. చివరకు ఆ శేషజనం కూడ విడిపించబడుతున్నందున నిశ్చయత అదనముగా యివ్వబడింది. నీతికి సంబంధించిన శాఖను గూర్చి 11వ అధ్యాయంలో ప్రధానాంశంగా చూపిస్తుంది. కృత్తజ్ఞతాగీతం రక్షణార్థమైన నిరీక్షణతో 12వ అధ్యాయం ముగుస్తుంది.

ఉజ్జియా మరణించడానికి ఐదు సంవత్సరాలకు ముందు క్రీ.పూ. 745లో తిగ్లత్పిలేసెరు III అష్షూరు సైన్యాధిపతి, సిరియా III సింహాసనాన్ని పట్టుకున్నాడు. అప్పటి నుండి ప్రపంచాన్ని దండెత్తడానికి పూనుకున్నాడు. అతడు దక్షిణంగా పురోగమిస్తూ ఆరాము (సిరియా) మరియు ఇశ్రాయేలు రాజుల హృదయాల్లో ఎంతో కలవరాన్ని నింపివేశాడు.[1]

ఇశ్రాయేలు, రాజైన పెకహు సిరియా రాజైన రెజీను, కలిసి ఒక నిబంధన చేసుకొని అష్షూరు రాజైన తిగ్లత్పిలేసెరు IIIను ఎదుర్కొనడానికి ఏకమైనవారు వారితో కలిసి పోరాడవలసిందిగా యూదాను ఒత్తిడి చేశారు. ఎప్పుడైతే ఆహాజు అందుకు నిరాకరించాడో వారు క్రీ.పూ. 735లో యూదాపై దండెత్తినారు. పెకహు యుద్ధము చేసినప్పుడు 120,000 మంది యూదా వారు చంపబడినారు (2 దినవృత్తాంతములు 28:6), మరియు 200,000 మంది చెరకొనిపోబడినవారు, అదేవిధముగా అర్మేనీయులు (సిరియనులు) ఎంతో మంది యూదా వారిని దమస్కునకు చెరగొన్ని తీసుకెళ్ళారు (2 దినవృత్తాంతములు 28:5), అదే సమయములో పాలస్తీనీయులు యూదా యొక్క దక్షణ సరిహద్దులను ధ్వంసం చేస్తున్నారు (2 దినవృత్తాంతములు 28:18). మరియు ఎదోమీయులు ఎల్తా అనే ప్రాంతాన్ని పట్టుకొన్నారు. అది సముద్రరేవు పట్టణము. ఈ విధముగా యూదా మూడు దిక్కుల నుండి దండెత్తబడింది. యెషయా ఆహాజు నెదుర్కొన బోయింది సరిగ్గా యిదే సమయం ఈ సమయంలో జరిగిన యుద్ధాన్ని సిరియా ఏఫ్రమీయ యుద్ధం అని పిలిచారు.[2]

ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ఆహాజు తిగ్లత్పిలేసెరు నొద్దకు వెళ్లి సహాయాన్ని అర్థించడం తప్ప మరే గత్యంతరం లేక పోయింది. తిగ్లత్పిలేసెరు వెంటనే స్పందించాడు. వెంటనే అతని సైన్యం ఇశ్రాయేలు తీరప్రాంతం గుండా వెళ్ళి ఫిలిష్తీయులను లొంగదీసుకున్నది; ఇది క్రీ. పూ. 734లో జరిగింది. మరలా ఒక సంవత్సరం తరువాత సర్వసన్నద్ధతతో ఇశ్రాయేలును ముట్టడించింది. ఇశ్రాయేలు సరిహద్దు ప్రాంతాలు అనగా గలిలయాలోను యొర్దాను

తీరంలోను వున్నవి పట్టుబడి ఎంతో మంది ప్రజానీకాన్ని చెరగొనిపోవడం జరిగింది (2 రాజులు 15:29). అనేక పట్టణాలు ధ్వసం చేయబడినవి. ఎప్పుడైతే హోషెయా పెకహు రాజును హతమార్చినాడో అప్పుడే ఇశ్రాయేలు నాశనం కాకుండనిలిచింది. అతడు అష్షూరు వారికి లొంగిపోయి కప్పము చెల్లించాడు (2 రాజులు15:30) క్రీ.పూ. 732 అష్షూరు దమస్కును పట్టుకొన్నది. పట్టణాలను కొల్లగొట్టించి ప్రజల్లో నుండి పెద్ద సంఖ్యను చెరగొని పోయింది. యూదా ఎంతో పెద్ద మొత్తంలో కప్పం చెల్లించడం ద్వారా తప్పించుకున్నది. ఏదెలావున్నా ఆహాజుకు ప్రభువైన దేవుని పట్ల ఎలాంటి నమ్మకం లేదన్న సంగతి యెషయా గ్రహించాడు. క్రీ.పూ. 722వ సంవత్సరంలో ఇశ్రాయేలు నాశనం చేయడానికి దాని నివాసులెందరో చెరగొని పోబడినవారు.

## రాజు మీద కుట్ర (7:1-9)

> యూదా రాజైన ఉజ్జియా మనుమడును యోతాము కుమారుడునైన ఆహాజు దినములలో సిరియా రాజైన రెజీనును ఇశ్రాయేలు రాజును రెమల్యా కుమారుడునైన పెకహును యుద్ధము చేయవలెనని యెరూషలేముమీదికి వచ్చిరి గాని అది వారివలన కాకపోయెను అప్పుడు సిరియనులు ఎఫ్రాయిమీయులను తోడు చేసికొనిరని దావీదు వంశస్థులకు తెలుపబడగా, గాలికి అడవి చెట్లు కదిలినట్లు వారి హృదయమును వారి జనుల హృదయమును కదిలెను (1, 2 వచనాలు).

ఈ మొదటి వచనంలో పేర్కొనబడిన యుద్ధం సిరియా యూఫ్రమిటిక్ యుద్ధం అని పిలుస్తారు. ఇది ఆహాజు యొక్క పరిపాలనకు ప్రారంభములో జరిగింది (2 రాజులు 15:38; 16:5). ఆరాము (సిరియా) రాజు మరియు ఇశ్రాయేలు రాజులు అష్షూరు వారి మీద దండెత్తడానికి సంధి చేసుకున్నారు. ఆహాజు వీరితో చేయి కలపడానికి సంధి చేసుకోవడానికి యిష్టపడలేదు, అందుచేత వారు మొట్టమొదటిగా యూదారాజ్యాన్ని లొంగదీసుకోడానికి దానిమీద దండెత్తినారు.

ఆరామీయులు ఎఫ్రాయీము మన్యంలో సేనలను నిలిపారు (2 వచనం) హోమర్ హైలే అనే అతడు యిలా అన్నాడు, "ఆధునిక పదజాలంలో చెప్పాలంటే సిరియా మరియు ఎఫ్రాయిము (ఇశ్రాయేలు)లు సమైఖ్యపడినారు."[3]

"దావీదు ఇల్లు" ఆహాజుకు సూచనగా యున్నది, ఆహాజు దావీదు వంశములోనుండి వచ్చిన రాజు (7:13). దేవుడు దావీదుకు సెలవిచ్చిన రీతిగా అతని వంశావళి రాజ్యాలు ఏలుతునే వుంటుందని అన్నాడు. ప్రవక్తలు సైతం ఈ సత్యాన్ని ఖరారు చేయడానికి యిదే పదజాలాన్ని వాడినారు (జెకర్యా 12:7, 10; 13:1; యిర్మీయా 21:12).

ఏమి జరగబోతుందో అన్న విషయం ఆహాజుకు ముందుగానే తెల్పబడింది. అప్పుడు "అతని హృదయం అతని ప్రజల హృదయం కంపించి పోయింది." పెకహు మరియు రెజీను రాజుల చేతుల్లో వారు ఓటమిని చవిసూచినందున, వారు భీతిచెందినదానిని సమర్థంరిచిరి (2 దినవృత్తాంతములు 28:5, 6).

> అప్పుడు యెహోవా యెషయాతో ఈలాగు సెలవిచ్చెను - ఆహాజు నెదుర్కొనుటకు నీవును నీ కుమారుడైన షెయార్యాషూబును చాకిరేవు మార్గమున పై కోనేటి కాలువకడకు పోయి అతనితో ఈలాగు చెప్పుము - భద్రముసుమీ, నిమ్మళించుము; పొగరాజుచున్న

యీ రెండు కొరకంచు కొనలకు, అనగా రెజీనును, సిరియనులు, రెమల్యా కుమారుడును అను వారి కోపాగ్నికి జడియకుము, నీ గుండె అవియ నీయకుము. సిరియాయు, ఎఫ్రాయిమును, రెమల్యా కుమారుడును నీకు కీడుచేయవలెనని ఆలోచించుచు మనము యూదాదేశముమీదికి పోయి దాని జనులను భయపెట్టి దాని ప్రాకారములను పడగొట్టి టాబెయేలనువాని కుమారుని దానికి రాజుగా నియమించెదము రండని చెప్పుకొనిరి. అయితే ప్రభువైన యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు – ఆ మాట నిలువదు, జరుగదు. దమస్కు సిరియాకు రాజధాని; దమస్కునకు రెజీనురాజు; అరువదియయిదు సంవత్సరములు కాకమునుపు ఎఫ్రాయిము జనము కాకుండ నాశనమగును. షోమ్రోను ఎఫ్రాయిమునకు రాజధాని; షోమ్రోనునకు రెమల్యా కుమారుడు రాజు; మీరు నమ్మకుండినయెడల స్థిరపడక యుందురు.

3వ వచనంలో సెలవిచ్చిన రీతిగా యెషయా కుమారుడైన షెయార్యాషూబును గురించి ఒకేమారు బైబిలో ప్రస్తావించబడింది అతని పేరుకు అర్థమేమంటే “శేషము మిగులును తిరిగివచ్చును” అని పాత నిబంధనకాలంలో పిల్లలపేర్లుకు ఎంతో ప్రాముఖ్యత సంతరించబడి యుండెడిది.[4]

యెషయా అతని కుమారుడు రాజును కలువవలసివచ్చింది. ఆహాజు నెదుర్కొనుటకు నీవును నీ కుమారుడైన షెయార్యాషూబును చాకిరేవు మార్గమున పై కోనేటి కాలువకడకు పోయి ఇది ఏప్రాంతమంటే, అష్షూరు రాజైన సన్హెరీబు సైన్యాధిపతియైన రబ్షాకేను కలవడానికి ఎల్యాకీము, షెబ్నా, మరియు యోవాహులైన – హిజ్కియా ప్రతినిధులు వెళ్ళిన స్థలం (36:2). కొంతమంది ఆహాజు తన నీటిసరఫరా ప్రాంతానికి వెళ్ళిన స్థలమిదే అంటారు. పట్టణానికి నీటి సరఫరా ఆ దినాల్లో పట్టబడి మూసివేయబడింది.

నాల్గవవచనంలో నాల్గు ఆజ్ఞలు యివ్వబడినవి: రెండు నిశ్చయమైనవి, మరి రెండు వ్యతిరేకమైనవి (“జాగ్రత్త,” “నిమ్మళించు”) అన్నవి. మరి రెండు (“భయపడకుము” “అధైర్యపడకుము”). అనునవి. దీనికంతటికి గల భావ మొక్కటే: “నీ మీదికి వస్తున్న బెదిరింపులను చూచి జడియకుము, కాని ప్రభువునందు నమ్మికయుంచుము.”

“ఎఫ్రాయీముతో ఆరాము” (అనగా ఇశ్రాయేలు) కీడుచేయవలెనని ఆలోచించి యున్నాడు. ఆహాజు మరియు యూదా (5 వచనం) వారు యెరూషలేమును ముట్టడించడానకి అనగా ఆహాజుకు బదులుగా “టాబెయేలు కుమారుని” రాజుగా చేయడానికి పన్నాంగం పన్నినారు (6 వచనం). టాబెయేలనువాని కుమారుని గురించి లేఖన భాగాల్లో ఎక్కడ ప్రస్తావించబడలేదు. వాస్తవానికి వాడొక “అనామకుడు.” ఇది దావీదు సంతతిని మట్టుపెట్టడానికి విసరబడిన బెదిరింపు అంటే సింహాసనం మీద ఎక్కడో ఒక “అనామకుణ్ణి” కూర్చోబెట్టి సిరియా, ఇశ్రాయేలు రాజులు వానితో ఆటలాడుకొవచ్చునన్న చెడ్డ అభిప్రాయమే.

వారి ప్రణాళిక విజయవంతముకాదు “ఆ మాట నిలువదు, జరగదు” (7 వచనం) అని యెషయా స్పష్టముగా చెబుతున్నాడు. ఈ రెండు రాజ్యాలు రాబోవు అరువదిఐదు సంవత్సరాల్లో చిన్నాభిన్నమైపోతాయని యెషయా ప్రకటించాడు (8 వచనం). “మీరు నమ్మనట్లయితే, మీరు నిలువనే నిలువరు” (9 వచనం) అన్నాడు. ఇక్కడ మాటలమీద అర్థాల క్రీడలు ఈ వచనంలో కనబడుచున్నాయి. ఇక్కడ “రెండు” మరియు “చివరకు” అనే మాటలు హెబ్రీ భాషమూలం నుండి వచ్చాయి (*‘aman,* “నమ్మకత”). Terry Briley గారు యిలా అంటున్నాడు ఈ పదానికి అర్థం “గట్టి స్థిరమైనది అని వున్నప్పటికి, దేవుని వాగ్దానాలు

అనే పునాది మీద నిలిచియున్నంత స్థిరంగా స్థిరమైన పునాదిపై నిలబడలేదు."[5] J. Alec Motyer గారు యిలా అంటున్నాడు "దేవుని ప్రజలకు విశ్వాసం" [6] అనేదే కేంద్రబిందువుగా యున్నది; వారి ప్రత్యేకత కాదు గాని వారి ఉనికియై యున్నది. విశ్వాసం లేకుండ ప్రజలే లేరు" ఈ రోజున అదే సత్యమైన విషయం విశ్వాసములేకుండ దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము; దేవునియొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదకువారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెను గదా (హెబ్రీయులకు 11:6). మనం దేవునికి విధేయులమై జీవించేంతవరకు మన విశ్వాసం చలించనిదే (హెబ్రీయులకు 3:18, 19; 4:2, 11).

## ప్రభువు యొక్క గురుతు (సూచన) (7:10–17)

> యెహోవా ఇంకను ఆహాజునకు ఈలాగు సెలవిచ్చెను – నీ దేవుడైన యెహోవావలన సూచన నడుగుము. అది పాతాళమంత లోతైనను సరే ఊర్ధ్వలోకమంత ఎత్తయినను సరే. ఆహాజు – నేను అడుగను యెహోవాను శోధింపనని చెప్పగా అతడు – ఈలాగు చెప్పెను, దావీదు వంశస్థులారా, వినుడి; మనుష్యులను విసికించుట చాలదనుకొని నా దేవునికూడ విసికింతురా? కాబట్టి ప్రభువు తానే సూచన మీకు చూపును. ఆలకించుడి, కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలను పేరు పెట్టును. కీడును విసర్జించుటకును మేలును కోరుకొనుటకును అతనికి తెలివి వచ్చునప్పుడు అతడు పెరుగు, తేనెను తినును. కీడును విసర్జించుటకును మేలును కోరుకొనుటకును ఆ బాలునికి తెలివిరాక మునుపు నిన్ను భయపెట్టు ఆ యిద్దరు రాజుల దేశము పాడుచేయబడును. యెహోవా నీ మీదికిని నీ జనము మీదికిని నీ పితరుల కుటుంబపువారి మీదికిని శ్రమ దినములను, ఎఫ్రాయిము యూదానుండి తొలగిన దినము మొదలుకొని నేటి వరకు రాని దినములను రప్పించును; ఆయన అష్షూరు రాజును నీ మీదికి రప్పించును.

పదవ వచనంలో ప్రభువు మరలా మాట్లాడినాడు. ఇక్కడ యెషయా తన సొంత అధికారముతో తనకై తాను మాట్లాడలేదని మనం అర్థం చేసుకోవాలి. అతడు మాట్లాడినమాట లు ప్రత్యక్షంగా దేవుని మాటలు ఈ వివరణ ప్రత్యక్షతను గురించిన ఒక ప్రత్యక్షత కలిగియున్నది. పేతురు యిలా అన్నాడు "ఒకడు తన ఊహనుబట్టి చెప్పుటవలన లేఖనములో ఏ ప్రవచనమును" పుట్టదని మొదట గ్రహించుకొనవలెను. "ఏలయనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛనుబట్టి కలుగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మవలన ప్రేరేపింపబడిన వారై దేవుని మూలముగ పలికిరి" (2 పేతురు 1:20, 21). John N. Oswalt గారు యిలా అంటున్నారు "అతడు (యెషయా) గనుక చెప్పింది. సరైనది వాస్తవమైనది అయున్నట్టయితే యిక యెషయా, ఇశ్రాయేలు, యొక్క మతం దేవుని కొరకు మానవ అన్వేషణ ప్రత్యేకంగా చేసే అవకాశమే లేదు. ఇక్కడ యెషయా దేవుని గురించి మాట్లాడుతున్నానని చెప్పడం లేదు గాని దేవుని కొరకు మాట్లాడుచున్నట్లు గమనించవలెను."[7]

"నీ దేవుడైన యెహోవా వలన సూచన అడుగుము" అంటూ సవాలు చేస్తున్నాడు ప్రవక్త (11 వచనం) "అడుగుట" అనేది ఒక ఆజ్ఞలాంటిది "సూచన" (*'oth*) అనే దాన్ని ఒక "అద్భుతాన్ని"[8] లేక "తీర్మానాన్ని" అని అర్థము. ఇది యెషయా యొక్క ప్రవచనములో పదకొండు సార్లు కనబడుతుంది. దేవుని చిత్తాన్ని గ్రహించవలసిందిగా యెషయా[9] ఆహాజును అర్థిస్తున్నాడు "అది పాతాళమంత లోతైనను సరే ఊర్ధ్వ లోకమంత ఎత్తయినను సరే"

అడగమనుచున్నాడు. విశ్వాస విధానంలో సవాలు చేయడానికి దేవునికి అవధులు లేవు.

అందుకు రాజు "నేను అడుగను, ప్రభువును శోధించను" (12 వచనం). ఇక్కడ ఆహాజు జవాబు గమనించినట్టయితే పైకి మాత్రం ఆసక్తి భక్తి భావాలతో కూడుకునియున్నదని కనబడుతున్నది. ఎలావున్న అతని మనస్సుతో అతడు ముందుగా నిశ్చయించుకొనియున్న విషయం ఏం చెయ్యాలో ఎలా చెయ్యాలో అన్న విషయం అర్థమవుతుంది. అతడు అష్షూరు రాజుకు తలొగ్గి అతన్ని ప్రాధేయపడాలి అనుకున్నాడే గాని దేవుని మీద ఆధారపడదలచుకోలేదు. దేవుని చిత్తానికి విధేయుడవాలన్న మనస్సు అతనికి లేదు. అతడు తిగ్లత్పిలేసెరుతో యిలా అన్నాడు "నేను నీ దాసుడను, నీ కుమారుడనై యున్నాను గనుక" (2 రాజులు 16:7), అంటే అతడు దేవునితో చేసిన నిబంధనను అధిగమించినంత పనిచేశాడు.

ఇక్కడ "దావీదు వంశస్థులు" (13 వచనం) అనే మాట దేవుడు దావీదుకు చేసిన వాగ్దానాన్ని మరలా జ్ఞాపకం చేసినట్లుగా యున్నది. అతని తరం వారు ఇశ్రాయేలును పరిపాలిస్తారు (2 సమూయేలు 7:8-16; 1 దినవృత్తాంతములు 17:24; 2 దినవృత్తాంతములు 21:7).

ఇక్కడ అహాజు వెనుకాడినప్పటికిని యెషయా యిలా అన్నాడు "ప్రభువు ... తానే యొక సూచన మీకు చూపును" (14 వచనం) దేవుని ఉద్దేశాలు స్థిరంగా వుంటాయి. ఆహాజుకు విశ్వాసము విధేయత లోటు వున్నప్పటికి ప్రభువు యొక్క వుద్దేశం నెరవేరుతుంది. కన్యక గర్భం ధరించి కుమారుని కంటుంది "కన్యక" (*'almah*[10]) అనే మాట యెషయా గ్రంథం ఒక్కదాంట్లోనే కనిపిస్తుంది. ఎంతోమంది పండితులు ఈ పదానికి "వివాహ వయస్సుకు ఎదిగిన యువతి" అని అర్థం చెప్పారు, అనగా వివాహమైనా కాకపోయినా,[11] కొందరంటారు ఆ ప్రవచన సమయంలో ఆమె కన్యక "యువతి" అని.[12]

"ఆమె ఆయనకు ఇమ్మానుయేలు అనుపేరు పెడుతుంది" ప్రవక్త యిలా అన్నాడు. NASB ఇమ్మానుయేలు అను మాటకు దైవం (Deity) అని వివరించారు. (ఇక్కడ పెద్ద అక్షరం "అతడు" అని ఉంది). దీని అర్థము "దేవుడు మనకు తోడు అని." మత్తయి ఈ ప్రవచనాన్ని యేసుకు వర్తింపజేశాడు "ఇదిగో కన్యక గర్భవతియై కుమారుని కనును ఆయనకు ఇమ్మానుయేలను పేరు పెట్టుదురు అని ప్రభువు తన ప్రవక్తద్వారా పలికిన మాట నెరవేరునట్లు ఇదంతయు జరిగెను. ఇమ్మానుయేలను పేరునకు భాషాంతరమున దేవుడు మనకు తోడని అర్థము" (మత్తయి 1:22, 23 వచనాలు).

ఇది ప్రవచనానికి ఒక ఉదాహరణ అయున్నది. అంటే రెండు విధాలైన నెరవేర్పుకోసం అనగా అది ఆహాజు కాలంలో నెరవేరింది, యేసును సూచిస్తుంది ఆయన నిజమైన ఇమ్మానుయేలుగా నిర్ధారిస్తుంది.[13] 15 మరియు 16 వచనాల్లో ఒక శిశువు పుడతాడని చెప్పబడింది. ఆ బాలునికి తెలివి వచ్చిన తరువాత "కీడును విసర్జించి మంచిని కోరుతాడు" అనగా యూదాపైకి వచ్చిన బెదిరింపులు అంతమైపోతాయి. యెషయా ఆహాజుకు యిలా అభయమిచ్చాడు, "నీవు భయపడుతున్న ఆ యిద్దరు రాజుల దేశం విడిచి పెట్టబడుతుంది" ఇది తృటి కాలంలోనే వాగ్దానం నెరవేర్పుకు సూచనగా యున్నది. ఏదెలావున్నా అది యేసును సూచిస్తుంది, ఆయనే నిజమైన ఇమ్మానుయేలుగా నిరంతరం పరిపాలిస్తాడని.

17వ వచనంలో ఆహాజు యొక్క వ్యూహం వెలుగులోకి వచ్చింది: అతడు అష్షూరు వారినుండి సహాయాన్ని కోరుతాడు. కాని అది ఆహాజుకు క్షేమాన్ని సమకూర్చదు కాని గొప్ప విపత్తు కలుగజేస్తుంది. ఎడ్వర్డ్ జె.యంగ్ గారు యిలా అంటున్నాడు. "కొన్ని సార్లు మన

యిష్టా యిష్టాలు ప్రార్థనలు అంగీకరించబడినట్లయినా[14] మనపైకి పెద్ద శిక్ష వచ్చిపడినట్లుగా పరిస్థితులుంటాయి." అదే ఫలితాలు ఆహాజుకు యూదాకు సంభవించాయి. దేశాన్ని కాపాడవలసిన వాడు దేశాన్ని శిక్షించే వానిగా నిలిచాడు. అపనమ్మిక, అవిశ్వాసంగల మానవ జ్ఞానం ఎప్పటికి విఫలమవుతూనే యుంటుందిసూమా![15]

తృటి కాలంలోనే సిరియా – ఎఫ్రాయీము యొక్క క్లిష్టపరిస్థితి ముగిసిపోయింది. ఔను అష్షూరు ఫిలిష్తీయులను ఒక్క సంవత్సరంకాలంలోనే జయించింది. మూడు సంవత్సరాల తరువాత దమస్కు కూలింది; పదమూడో సంవత్సరంల్లో ఇశ్రాయేలు బీభత్సానికి గురైంది. దాని నివాసులు చెరకుకొని పోబడినారు (క్రీ.పూ. 722).

దేవుని యొక్క వాగ్దానాలను నమ్ముకొనడానికి బదులు ఆహాజు తన స్వంత జ్ఞానం మీద ఆధారపడినాడు. ఇమ్మానుయేలు అతనికి ఎలాంటి ఆదరణను తీసుకురానట్టే. J. Alec Motyer గారు ఇమ్మానుయేలు పుడతాడు అన్న దానికి యిలా సలహాయిస్తున్నాడు "అంటే తేదీనిర్ణయించని భవిష్యత్తు ... అష్షూరువారికి తరువాత అని" అది అవకాశానికి అందుబాటులోపు అన్న విషయాన్ని సందిగ్ధంగా వుంచుతుంది.[16] ఇంకా అతనిలా అంటూ ముగిస్తున్నాడు.

> ఆహాజు కాలం నుంచి "దావీదు వంశంలో" ఎలాంటి గొప్పరాజు కనిపించలేదు. ఒక వేళవున్నా వాళ్ళంతా ఒట్టి కీలు బొమ్మలు, ఒట్టి దద్దమ్మలు మాత్రమే దాని తరువాత చెరకుకొనిపోబడడం జరిగింది. మిగతా చరిత్ర కాలగర్భములో కలిసి పోయింది. తరువాత అధికార రాజులు ప్రభువులు అనబడేవారు అష్షూరు నుండి బబులోనుకు బబులోనునుండి పర్షితూ పర్షితూ నుండి గ్రీకు ఒకే చిట్టచివరకు రోమా అంటే ఇమ్మానుయేలు జన్మించేవరకు అతడు జన్మించినప్పుడు ప్రజలలోని బీదరికాన్ని పంచుకోవలసి వచ్చింది. అందని సింహాసనాన్ని అధిష్టించిన రీతిగాను, ఒత్తిడికి గురిచేసే అధికారుల క్రింద అణిగిమణిగి యుండాల్సిన పరిస్థితులు భారమైన దుస్థితి తలెత్తింది. దీనికంతటికి కారణం ఆహాజు అతని విఫలం ఓడింపుతనం, అనగా ప్రభువువాక్కుకు అవిధేయత వల్ల జరిగించే వాగ్దానం తగిన అదునైన సమయం కోసం వేచియున్నది కాని బెదిరింపుమాత్రం వెంటవెంటనే జరుగుతున్నది.[17]

యెషయా గ్రంథం మీద జరిగిన సెమినారులో బైబిల్ ప్రధానాచారి జె. వాష్ వాట్స్ గారు కూడ యిదే మాదిరి వ్యాఖ్యలు చేశాడు.

యెషయా కూడ తన ప్రవచన దర్శనం వల్ల అష్షూరు మరియు బబులోను అణిచివేతవల్ల తన ప్రియమైన దేశం ఎంతగా కృంగి పోయిందో కళ్ళార చూచాడు మరియు సిరియా ఇశ్రాయేలు అంతమైననాటికి ప్రభువును నమ్మి హత్తుకొని యున్నందున వెంటవెంటనే ఎలాంటి ఫలితాలు లభించాయో అతడు చూచాడు. చివరిగా ప్రభువు యొక్క చిగురు అనగా మెస్సీయా ఇమ్మానుయేలు కన్యకకు జన్మించడం ద్వారా ఎలాంటి అద్భుత విజయం లభించిందో అతడు దర్శన ప్రాయంగా చూచాడు.

## అవిశ్వాసులకు శిక్ష (7:18-25)

అష్షూరు వారితో సంధిచేసుకోవడం వలన ఎదురైన పరిణామాల గురించి యెషయా వ్రాస్తూ "ఆరోజున" అంటాడు పదజాలాన్ని వాడుతూ నాలుగు పేరాల్లో పరిస్థితులను

వివరించాడు. ఆ దినమున ఐగుప్తు నదులు అంతమందున్న జోరీగలను, అష్షూరుదేశములోని కందిరీగలను యెహోవా ఈలగొట్టి పిలుచును. అవి అన్నియు వచ్చి మెట్టల లోయలలోను బండల సందులలోను ముండ్ల పొదలన్నిటిలోను గడ్డి బీళ్లన్నిటిలోను దిగి నిలుచును.

> ఆ దినమున ఐగుప్తు నదుల అంతమందున్న జోరీగలను, అష్షూరుదేశములోని కందిరీగలను యెహోవా యీలగొట్టి పిలుచును. అవి అన్నియు వచ్చి మెట్టల లోయలలోను బండల సందులలోను ముండ్ల పొదలన్నిటిలోను గడ్డి బీళ్ళన్నిటిలోను దిగి నిలుచును.

18 మరియు 19 వచనాల్లో యూదా యొక్క సహకారులను సంధి చేసుకున్న వారిని గురించి ప్రస్తావించబడింది. దేవుని ప్రజలకు ఆగర్భ శత్రువులైన ఐగుప్తుపై ఆధారపడడం వల్ల ఎలాంటి సహాయం లభించదు. అష్షూరు కూడ భయంకరమైన శత్రువే. ఈ ఆధారపడలేని లేక నమ్మలేని యిద్దరు జోరీగ శత్రువులు గుంపులు గుంపులుగా నష్టానికే దారి తీస్తున్నారు.

> ఆ దినమున యెహోవా నది (యూఫ్రటీస్) అద్దరినుండి కూలికి వచ్చు మంగలకత్తిచేతను, అనగా అష్షూరు రాజు చేతను తలవెండ్రుకలను కాళ్లవెండ్రుకలను క్షౌరము చేయించును, అది గడ్డముకూడను గీచివేయును (యెషయా 7:20).

యూఫ్రటీస్ తీరాలనుండి అద్దెకు తీసుకున్న మంగల కత్తి అనేది యితర రాజ్యాలతో సంది కుదుర్చుకొనుటకు సూచనగా యున్నది. నిర్దేవత్వమైన సంధి సర్దుబాట్లు చేసుకొనుటవలన వచ్చే నష్టానికి ఎంత మూల్యం చెల్లించవలసివుందో అన్న సంగతిని యెషయా ప్రకటిస్తున్నాడు. ఇక్కడ మంగలకత్తితో క్షౌరం చేయించుకోవడం అనే అలంకార ప్రాయంగా వాడిన వానికిగల కారణం కేవలం యూదా మీదికివచ్చిన విపత్తుకు కారణం యూదా అష్షూరు వారితో చేసుకున్న సంధివల్ల మాత్రమే అని వివరించాడు.

> ఆ దినమున ఒకడు ఒక చిన్న ఆవును రెండు గొఱ్ఱెలను పెంచుకొనగా అవి సమృద్ధిగా పాలిచ్చినందున అతడు పెరుగు తినును; ఏలయనగా ఈ దేశములో విడువబడిన వారందరును పెరుగు తేనెలను తిందురు (21, 22 వచనాలు).

ఆ దేశం గొప్ప బీభత్సానికి గురైనందున అక్కడ వ్యవసాయ కార్యకలాపాలు అదృశ్యమయ్యాయి. ఏదో కొద్దిమంది మాత్రమే మిగిలినారు, యిక వారికి తినడానికి లభించిందల్లా ప్రకృతినుండి దొరికే పాలు తేనెలు మాత్రమే.

> ఆ దినమున వెయ్యి వెండి నాణెముల విలువగల వెయ్యి ద్రాక్షచెట్లుండు ప్రతి స్థలమున గచ్చపొదలును బలురక్కసి చెట్లును పెరుగును. ఈ దేశమంతయు గచ్చపొదలతోను బలురక్కసి చెట్లతోను నిండియుండును గనుక బాణములను విండ్లను చేత పట్టుకొని జనులు అక్కడికి పోవుదురు పారచేత త్రవ్వబడుచుండిన కొండలన్నిటిలోనున్న బలురక్కసి చెట్ల భయముచేతను గచ్చపొదల భయముచేతను జనులు అక్కడికి పోరు; అది యెడ్లను తోలుటకును గొఱ్ఱెలు త్రొక్కుటకును ఉపయోగమగును (23, 25 వచనాలు).

23 నుండు 25 వచనాల వరకు యూదా దేశము బీడు భూమిగా తయారవడం గురించి వివరించబడింది. "ఆ దినమున వెయ్యి వెండి నాణెముల విలువగల వెయ్యి ద్రాక్షచెట్లుండు ప్రతి స్థలమున గచ్చపొదలును బలు రక్కసి చెట్లును పెరుగును" (23 వచనం). గతంలో వారు పంటలు పండించుకున్న భూమి ఈరోజున పారచేత త్రొవ్వబడుచుండిన కొండలన్నిటిలో

బలురక్కసి చెట్ల భయముచేతను గచ్చపొదల భయముచేతను జనులు అక్కడికి పోరు; అది యెడ్లను తోలుటకును గొఱ్ఱెలు త్రొక్కుటకును ఉపయోగమగును (25 వచనం). ఈ వచనాలు 5:1–7 వరకు వున్న వివరణ ద్రాక్షవనము పాలును మురిపింపజేస్తుంది. ప్రభువు పట్ల అపనమ్మిక, అవిధేయతవలన దేశమే కాదు ప్రజలు కూడ పతనానికి గురైనారు.

మోటియర్ గారు దీని సంక్షిప్తంగా యిలా చెబుతున్నారు. "వారికున్న గౌరవప్రతిష్ఠలు దెబ్బతిన్నాయి (20) చాలా కష్టాలకు కఠినమైన పరిస్థితులకు గురైనారు (21) వారు సంపాధించుకున్నదంతా పోగొట్టుకోవలసివచ్చింది (23) వారు చెమటోడ్చి సంపాధించుకున్నది పోయింది (24–25) – ఇదంతా దేనికి కారణంగానంటే వారి విశ్వాసం విధేయత, అవిశ్వాసానికి లోకజ్ఞానానికి పరిమితమై పోయింది కాబట్టి అంటున్నాడు."[18]

---

సూచనలు

[1]తిగ్లత్పిలేసెరు III క్రీ.పూ. 745–727వరకు పరిపాలించెను. తను చేస్తుంన్న కార్యములయందు తను అతిశయించెను. అతడు రెజీను, పెకహు, హోషేయ పేర్లను ప్రస్తావించాడు. (James B. Pritchard, ed., *Ancient Near Eastern Texts Relating to the Old Testament,* 3d ed. [Princeton: Princeton University Press, 1969], 282-84.) [2]ఈ సంక్షోభం గూర్చిన వివరణను 2 రాజులు 16:1–10 మరియు 2 దినవృత్తాంతములు 28:1–27లో దాఖలు చేయబడింది. "సైరో" అనేది సిరియాను సూచిస్తుంది, ఎఫ్రామెటిక్ అనునది ఎఫ్రాయీమును, లేక ఇశ్రాయేలును సూచిస్తుంది. [3]Homer Hailey, *A Commentary on Isaiah* (Grand Rapids, Mich.: Baker Book House, 1985; reprint, Louisville, Ky.: Religious Supply, 1992), 80. [4]ఆదికాండము 29 మరియు 30లో యాకోబు కుమారులకు పేర్లను పెట్టుటను చూడుము. [5]Terry Briley, *Isaiah,* vol. 1, The College Press NIV Commentary (Joplin, Mo.: College Press Publishing Co., 2000), 108. [6]J. Alec Motyer, *The Prophecy of Isaiah: An Introduction & Commentary* (Downers Grove, Ill.: InterVarsity Press, 1993), 83. [7]John N. Oswalt, *The Book of Isaiah, Chapters 1-39,* The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1986), 204. [8]Francis Brown, S. R. Driver, and Charles A. Briggs, *A Hebrew and English Lexion of the Old Testament* (Oxford: Clarendon Press, 1972), 16. [9]7:11, 14; 8:18; 19:20; 20:3; 37:30; 38:7, 22; 44:25 ("omens"); 55:13; 57:8; 66:19లో సూచనలు పేర్కొనబడ్డాయి. ఈ సూచనలు ఈ పుస్తకములో పట్టిక చేయబడెను, Gerhard Lisowsky, *Konkordanz zum Hebraischen Alten Testament* (Suttgart: Wurttembergische Bibelanstalt, 1958), 37-38. [10]ఈ ప్రవచనము గూర్చి మరియు ఆల్మా ('*almah*) అను పదమును గూర్చి పద పఠన భాగములో చూడు.

[11]John T. Willis, *Isaiah,* The Living Word Commentary on the Old Testament (Abilene, Tex.: A.C.U. Press, 1980), 159; Briley, 122-23; Jack P. Lewis, *The Major Prophets* (Henderson, Tenn.: Hester Publications, 1999), 15. [12]J. W. Roberts, "Is Isaiah 7:14 a Primary or Secondary Prediction of the Virgin Birth?" *Firm Foundation* (17 August 1971): 519; Hugo McCord, "The Fuller or Typological Meaning of Prophecies," *Gospel Advocate* (2 July 1987): 401-02; Edward J. Young, *The Book of Isaiah,* vol. 1, The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1965), 291; Oswalt, 210-11. [13]McCord గారిచే కూడ గ్రహించబడింది, McCord, 401-02; Roberts, 519; Lewis, 15; Briley, 124; and others. [14]Young, 294. [15]Motyer, 88. [16]Ibid., 87. [17]Ibid. [18]Motyer, 90.

### ❖❖❖ ప్రజలందరికి ఒక గురుతు ❖❖❖
### (7:14)

ఉత్తర ఇశ్రాయేలు ప్రాంతపు రాజైనపెకహు మరియు సిరియా రాజైన రెజీను, యిద్దరు కలిసి సంధి చేసుకున్నారు ఎందుకంటే అష్షూరు వారి ప్రాబల్యం నుండి తప్పించుకోడానికి వారు దక్షణ ప్రాంతపువారు కూడ తమతో చేయికలిపి అష్షూరు వారి మీద తిరుగుబాటు చేస్తారు అనుకొని సంధి చేయమని అడిగితే దానికి యూదారాజైన ఆహాజు నిరాకరించాడు. అందువల్ల పెకహు, రెజీనులు వారి సైన్యాలను యెరూషలేముకు తరలించారు (7:1; 2 రాజులు 16:5). ఆ పట్టణాన్ని పట్టుకొనడానికి మరియు ఆహాజు తమతో చేయి కలపడానికి అతనిని ఒత్తిడి చేయడానికి వారి పన్నాగమేమంటే ఆహాజు సింహాసనంనుండి దించి టాబెయేలు కుమారుని సింహాసనం ఎక్కించడానికి, వారివుద్దేశమేమనగా అతడైతే వారు చెప్పినట్లు వినగలడని, యెషయా 7వ అధ్యాయం ప్రారంభంతోనే సిరియా ఇశ్రాయేలుకు దిగివచ్చినట్లు గమనిస్తాము. ఆ సైన్యాలు మూడు రోజులు కదంతొక్కుతూ యూదా సరిహద్దులు దాటి ఇశ్రాయేలు భూభాగంలో కాలూలినవి.

దాంతో భయాందోళనకు గురైన ఆహాజు తిగ్లత్పిలేసెరు III (పుల్) అనగా అష్షూరు రాజును ఆశ్రయించి ఈ రెండు సేనలను ఓడించడానికి తనకు సహాయము చేయవలసిందిగా కోరుకున్నాడు. తిగ్లత్పిలేసెరును కిరాయికి తీసుకోనడంలో ఆహాజు దేవునికోపానికి గురైనాడు. పెకహు రెజీనులకు భయపడవలదు అని రాజుకు చెప్పవలసిందిగా యెషయాను పంపినాడు. ఆహాజుకు కావలసిన సహాకారాన్ని దేవుడు అందిస్తాడు, అయితే అహాజు దేవుని మీద పూర్తినమ్మకముంచాలి. యెషయా ఇంకొక మాట సెలవిచ్చాడు ఈ ఇద్దరు రాజుల పన్నాగాలేవీ నెరవేరవు అని. అహాజు దేవుని నుండి ఒక సూచన అడగవలసియున్నది అదేమనగా ఆయిద్దరు రాజులు త్వరలోనే సింహాసన భ్రష్టులు అవతారన్న దాని గురించి.

మొదట దేవుని నుండి సూచనను అడగడానికి ఆహాజు తిరస్కరించాడు నేను దేవుడి పరీక్షకు గురిచేయను అది తనకిష్టం లేదు అన్నాడు. అలా నిరాకరిస్తున్న ఆహాజును దేవుడు కనికరించి అతని వద్దకు యెషయాను పంపి "దేవుడు తనకై తాను ఒక సూచనను ప్రతిపాధించినట్టయితే ఆయనను అతడు సూచన నడగడం ఆయనను పరీక్షించినట్లు కాదు అని ఆహాజుకు చెప్పవలసిందిగా" కోరినాడు అతడిలా చెప్పినాడు, "కాబట్టి ప్రభువు తానే యొక సూచన మీకు చూపును. ఆలకించుడి, కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలను పేరు పెట్టును" (14 వచనం). దేవుడు యిచ్చిన సూచన అది పాత నిబంధనల అంతటిలో గొప్ప అద్భుతమైనది అతడిలా అన్నాడు,

> ఆలకించుడి, కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలు అని పేరు పెట్టును. కీడును విసర్జించుటకును మేలును కోరుకొనుటకును అతనికి తెలివి వచ్చునప్పుడు అతడు పెరుగు తేనెను తినును. కీడును విసర్జించుటకును మేలును కోరుకొనుటకును ఆ బాలునికి

> తెలివిరాక మునుపు నిన్ను భయపెట్టు ఆ యిద్దరు రాజుల దేశము పాడుచేయబడును (14బి–16 వచనాలు).

సంక్షిప్తంగా చెప్పాలంటే ఆ సూచన యిలా వుంది: ఒక యువతి (కన్యక) గర్భము ధరించి కుమారుని కనును. ఆ బాలుడు పెరిగిపెద్దవాడై మంచి చెడులు గ్రహించగల వయసుకు చేరుకొనేలోగా ఏ ఇద్దరు రాజుల గురించి ఆహాజు భయకంపితుడైనాడో వారిద్దరు అంతరించి పోతారు. ఈ ఒక్క సూచనే అనేక విధాలుగా అద్భుతమైనదిగా వున్నది ఇవ్వబడిన సూచన ద్వారా మనం కొన్ని పాఠాలు నేర్చుకుందాం.

*ఆహాజు దేవునియందు నమ్మిక యుంచడానికైన సూచన ఇది.* అతడు ఏ యిద్దరు రాజుల విషయమై భయపడుతున్నాడో వారు కొద్ది కాలంలోనే అంతరించిపోతారు అని అతనికి చెప్పబడింది. ఆ సూచన ఆహాజుకు ఒక్కొంత కాలములోపలే వుంది. ఆ స్త్రీ గర్భంధరించి కుమారుని కంటుంది బాలుడు జ్ఞానంతో ఎదుగుతాడు యిాలోగా ఆ యిద్దరు రాజులు అడ్రస్ లేకుండా పోతారు అంతకంటే యింకేంకావాలి.

ఆ సూచనలో ఒక భాగమైన కన్యక గర్భంధరిస్తుంది అన్న సూచనను ఆహాబు జీర్ణించుకోలేకపోతున్నాడు. ఆపదంలోని అల్మా (*'almah*) అన్న పదం "కన్యకకు" వాడబడిన ఆ పదాన్ని అతడు ఆలోచనకు తీసుకోవడం లేదు.

*ఆ సూచన, అనగా ఒక కన్యకకు మెస్సీయా పుడతాడు అనే సూచన ఎప్పటికో చాలా కాలంతరువాత జరిగేదిగా వున్నది.* మత్తయి సూచించిన రీతిగా కన్యక గర్భం అనేది యేసుకు సంబంధించిన ప్రవచనంలోని భాగం మాత్రమే:

> ఇదిగో కన్యక గర్భవతియై కుమారుని కనును ఆయనకు ఇమ్మానుయేలు అనుపేరు పెట్టుదురు అని ప్రభువు తన ప్రవక్తద్వారా పలికిన మాట నెరవేర్చునట్లు ఇదంతయు జరిగెను. ఇమ్మానుయేలను పేరునకు భాషాంతరమున దేవుడు మనకు తోడు అని అర్థము (మత్తయి 1:22, 23).

యెషయా కన్యకకు అల్మా (*'almah*) అన్న మాట వాడినాడు అనగా ఎలాంటి కళంకములేని యౌవ్వన స్త్రీ ఆమె వివాహ వయస్సు వచ్చిన స్త్రీ అని అర్థం. ఆ మాట కన్యకు సరైన అర్థమిచ్చే మాట. మరియు దీనిని సెప్టుజెంట్ తర్జుమా చేసింది. ఆహాజుకు వాస్తవానికి యెషయాకు సైతం ఆ ప్రవచనం యొక్క భావం అంతుబట్టలేదు, కాని పరిశుద్ధాత్మునికి ఆ ఆలోచన ముందుగానే యున్నది. అది ఆ తరువాత మత్తయికి కనబర్చబడినది. పరిశుద్ధాత్మ దేవుని ద్వారా ప్రేరేపించబడిన వ్యక్తి మనకు ఆ ప్రవచనం యొక్క అర్థాన్ని అందించడం ఎంత అద్భుతమైన విషయం! రాబోవు మెస్సీయా ఈ లోకంలోనికి ఒక కన్యక గర్భం ద్వారా వస్తాడన్న సంగతి ముందుగా ప్రవచించబడింది.

*దేవుడు మనిషిగా అయ్యాడని మనం నమ్మడానికి అదోక సూచనయైయున్నది.* ఈ సూచన ఈ ప్రవచనలోకం కోసం దేవుని ప్రణాళిక ఎలాంటిదో మనం గ్రహించడానికి ఎంతో సహకరిస్తుంది. కుమారుడైన దేవుడు అనగా త్రిత్వములోని రెండవ వ్యక్తి ఈ లోకానికివచ్చాడను సంగతి క్రైస్తవలోకంలోని శాఖలు తప్పక నమ్మగలరన్న స్పష్టత యున్నది. ఈ నమ్మికలో దేవుడు మనలనెంత బలపరుస్తున్నాడంటే ఒక బలమైన రుజువు ద్వారా అనగా ఒక మరియకు పుట్టిన వ్యక్తి నిజంగా శరీరాకారంలోని దేవుడేనని ఆ దేవుడే ఇమ్మానుయేలనియు

మనం గ్రహించేలా చేస్తున్నాడు. ఒక కన్యక యేసును కంటుంది అని యెషయా 7:14లో చెప్పబడిన ప్రవచనానికెంతో అద్భుతమైన (భావగర్భితమైన) అర్థం వుందంటూ మత్తయి ప్రత్యక్షంగా తెల్పుచున్నాడు. ఈ కన్యక గర్భము ధరించడాన్ని గురించిన ప్రవచనం మరియు దాని నెరవేర్పు ద్వారా మనకత్యంత నమ్మకమైన రుజువేమంటే మనం యేసు నిజమైన దేవుని కుమారుడని స్పష్టముగా ముమ్మాటికి నమ్మడానికే.

ఆహాజున కివ్వబడిన దేవుని సూచన ఎంత మహత్తరంగా వుంది సుమా! అది అతనికి గొప్పసందేశాన్ని చేరవేసింది: "ఆహాజు నీవు దేవునియందు పూర్తి నమ్మకముంచాలి. కొద్దికాలంలోనే నీ శత్రువులు రూపుమాసిపోతారు." అంతే గాక రాబోవు దినాల కోసం అది ఒక సందేశాన్ని ప్రసాదించింది. అది మత్తయి సువార్త చదివేవారందరికిని నిరీక్షణనిస్తుంది కాబట్టి ప్రభువు తానే యొక సూచన మీకు చూపును. ఆలకించుడి, "కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలు అని పేరు పెట్టును యెషయా 7:14!" ఏదెలావున్నా యింత కంటే యింకా శ్రేష్ఠమైన అద్భుతమైన ప్రోత్సాహవంతమైన ప్రవచనమేమంటే "దేవుడిచ్చే గొప్ప రుజువు మన యొక్క పరిపూర్తి నమ్మకానికై, అనగా యేసుక్రీస్తుని, ఆయన దైవత్వములోని రెండవ వ్యక్తిగా మరియు ఆయన మనలాంటి ఒక వ్యక్తియైయుండి మన పాపాల కోసం మరణించాడని" యేసు జన్మం ద్వారా పాప నిబంధనలోని మనోహరమైన ప్రవచనం సంపూర్తిగా నెరవేరిందని మనమంతా సంతోషించుదుము గాక!

---

## పద పఠనము

**ఎడ్డీ క్లోయర్**

---

### ❖❖❖ అల్మా *'ALMAH* అనే పదం ❖❖❖
### (7:14)

ఇది యెషయా 7:14 లో "ఒక స్త్రీ" ని గురించి ప్రస్తావించడానికి వాడబడిన ప్రత్యేకమైన హెబ్రీ పదం *'almah* దీనికి మౌలికమైన అర్థం "వివాహ వయస్సున కెదిగిన యువతి" అని ఈ *'almah* అల్మా అనే పదం పాత నిబంధనలో ఆరుసార్లు వాడబడినది. దీని వాడకాన్ని గురించి ఎవరైనా సరే అతి సులువుగా గ్రహించగలరు. ఈ పదం బైబిలు లేఖన భాగల్లో అనేక రీతులుగా అనువదింపబడింది; ఆదికాండము 24:43; నిర్గమకాండము 2:8; కీర్తనలు 68:25; పరమగీతములు 1:3; 6:8; మరియు సామెతలు 30:19. ఈ వాక్యభాగాలను గమనించినట్టయితే ఒక మంచి మర్యాదగల్గిన మరియు వివాహ వయస్సునకెదిగిన యువతిని సూచించున్నట్లుగా గమనించగలము.

Edward J. Young గారు నాల్గు హెబ్రీపదాలను గురించి మన గమనాన్ని కోరుచున్నాడు. ఆ నాల్గు పదాలు కూడ ఒక యువతి అనే అర్థానికి సరైనవే: (1) *yaldah,* ఒక శిశువును గూర్చి వాడబడిన పదం; (2) *naarah,* ఈ మాట ఏ స్త్రీని గురించైనా సామాన్యంగా వాడబడే పదం; (3) *bethulah,* అంటే ఒక కన్యకను ఉద్దేశించి వాడబడినది (కాని యోవేలు 1:8 వివాహమైన స్త్రీని ఉద్దేశించి వాడబడినట్లున్నది); మరియు (4) *'almah,* ఈ పదం వివాహమైన స్త్రీ గురించి చెప్పడానికి లేఖన భాగాల్లో ఎక్కడ వాడబడలేదు. Young గారు

అన్నట్లుగా (ఆల్మా) అనే పదం వాడడానికి కారణం ఆ పదం వివాహం కాని స్త్రీని సూచిస్తుంది కాబట్టి దీనిని తర్జుమా ప్రకారం అసలైన గ్రీకు పదం కన్యకకు, *parthenos,* అనే పదం *'al-mah* నుండి చేసినారు. కన్యక గర్భం ధరించడం అనే ప్రవచనం మాత్రం యేసు జన్మవరకే పరిమితమైంది. ఆహాజునకివ్వబడిన సూచన ఏమనగా శిశువు జన్మించి మంచి చెడులు గ్రహించగల్గే వయస్సునకు ఎదగడం వరకు.[1]

సూచన

[1]యెషయాపై ఉన్న తన వ్యాఖ్యానములో Young గారు కన్యకయందు జన్మించుటను గూర్చి ఆశ్చర్యకరమైన రూపములో వాదించారు. (Edward J. Young, *The Book of Isaiah,* vol. 1 [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1965], 288.) ఈ ప్రశ్న యొక్క మంచి అధ్యయనం ఈ పుస్తకములో కనుగొనగలరు, H. C. Leupold, *Exposition of Isaiah,* vol. 1 (Grand Rapids, Mich.: Baker Book House, 1968), 144-53.